


# పొరుగింటి పిల్ల

## 'విపంచి'

"ఇంతటితో 'లేడీ వేట' ముగిసింది. ఇంటికి— సారీ, రూమ్‌కి బయలుదేరుదామా ?" వాచీకేసి చూసి అడిగాడు నమశ్శివాయ.

"ఓ.కే!"

ప్రహ్లాద్ గ్రీన్ సిగ్నల్ యివ్వటంతో సైకిల్ పై రూమ్‌కి బయలు దేరారిద్దరూ. వాళ్ళిద్దరూ 'అ.ఆ'లు. అంటే అందాల ఆరాధకులు. వయసులోవున్న కుర్రకారు కావటంతో 'కలరింగ్'కి ఎక్కువ ప్రిఫరెన్స్ యిస్తుంటారు. దాన్ని ఆ వయసు కుర్రాళ్ళు చేసే పనే అని సమర్థించు కుంటారు. "దేవుడి గుళ్ళు సినిమాహాళ్ళు కావేవీ కలర్ కనర్హం" అని పాడుకుంటూ రోజూ సాయంత్రం కాలేజీ విడిచిపెట్టిన అరగంటనుంచి రాత్రి 'జనరంజని' అయ్యేంతవరకూ రోడ్లన్నీ సర్వే చేస్తుండటం వారి హాబీ.

కొంత దూరమొచ్చాక అన్నాడు ప్రహ్లాద్. "శివా! రాత్రికి సిగరెట్ పాకెట్ స్టాక్ వుండటం మంచిది. రాత్రి పన్నెండు ప్రాంతాన మనం దమ్ముకోసం బయటికొస్తే. హౌస్ ఓనర్ మన శీలాన్ని శంకించే ప్రమాదముంది."

వెంటనే సిగరెట్ పాకెట్ కొని జేబులో వేసుకున్నాడు నమశ్శివాయ.

వాళ్ళ రూమ్ సిటీకి దూరంగా వున్న లొకాలిటీలో వుంది. కాలేజీ స్టూడెంట్స్‌కి రూమ్ అద్దెకివ్వడానికి ఆ యజమాని అనుమానించాడు. తామిద్దరూ రాముడి కంటె మంచి బాలురని నిరూపించుకొని. ఓనర్ని ఒప్పించేసరికి తలప్రాణం తోకకొచ్చింది మిత్రులిద్దరికీ.

వాళ్ళిద్దరూ గేటు తెరచి. లోపలికొస్తుంటే అడిగాడు బయట మడత కుర్చీలో కూర్చున్న ఇంటి ఓనర్- "ఈవేళ వరకూ ఏం చేస్తున్నారోయ్!"

"ఫైనలియర్ కదండీ! 'మర్కంటైల్ లా' అర్థంకాకపోవటంతో మా ఫ్రెండ్ చేత చెప్పించుకొస్తున్నాం." అందంగా అబద్ధమాడేసి. "ఆరాలన్నీ ఇతనికే కావాలి" అని మనస్సులో గొణుక్కున్నాడు నమశ్శివాయ.

గదిలోని టేబిల్ మీది టైంపీస్ రాత్రి పదకొండు గంటలు చూపించే వరకూ సీరియస్‌గా చదివారు వారిద్దరూ.

పూర్తి పేరు టి. ఎన్. వి. ఎల్. డి. ప్రసాద్. జననం 5 డిసెంబర్ 1966. అమ్మ శ్రీమతి తోట యశోదమ్మ. నాన్న శ్రీ తోట రామారావ్ నా పన్నెండవ ఏట వరకూ విజయవాడ వాసినే. ప్రస్తుతంతాడేపల్లి గూడెంలో డి. ఆర్. గోయంకా కళాశాలలో విద్యాభ్యాసం. పాఠకులు ఈ కథ చదివే సమయానికి నేను సీనియర్ ఇంటర్ పరీక్షలు వ్రాస్తుంటాను

మొట్టమొదటి సారిగా నా కథ 'గ్రామికుడు-స్వర్గం' ప్రచురించింది "బాలజ్యోతి". ఆ తర్వాత ఆంధ్రజ్యోతి డైలీలో "అయిదు రూపాయలు". ఆంధ్రజ్యోతి వీక్లీలో 'షాక్ ట్రీట్‌మెంట్" ప్రచురింపబడ్డాయి. "జ్యోతి



చిత్ర"లో 'జోక్స్' వచ్చాయి. ఫిబ్రవరి నెలలో "స్వాతి" నన్ను కార్టూనిస్ట్'సాధు'మ చేసింది.

నా సాహిత్య జీవితానికి ఉత్తేజాన్ని యిస్తున్న ఆంధ్రజ్యోతి సంస్థకు నేను సర్వదా కృతజ్ఞుడిని. కన్సొలేషన్ ప్రైజ్ యిచ్చి, నన్నీవిధంగా ప్రోత్సహించినందుకు అభివాదాలు.

కనిపించిన ప్రతిపుస్తకం చదవడం. మిత్రులతో బాతాఖానీతో కాలాన్ని ఖూనీ చెయ్యడం. సినిమాలు ఎక్కువగా చూడడం. అప్పుడప్పుడూ కార్టూన్స్, పెయింటింగ్స్ వేయటం హాబీలు. పాఠకలోకానికి నా ఉగాది శుభాకాంక్షలు.

— విపంచి

**1984 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన రచన**

"కాసేపు రెస్ట్ తీసుకోవాలి. తప్పదు. ఓ సిగరెట్టిలా పడెయ్యి" గోడకానుకొంటూ అడిగాడు నమశ్శివాయ.

సిగరెట్టిచ్చాడు ప్రహ్లాద్. "కొద్దిగా కిటికీ రెక్క తెరవరా ప్రహ్లాద్! గాలొస్తుంది" రిక్వెస్ట్ చేశాడు నమశ్శివాయ.

ఆ రాత్రి ఆ కిటికీ రెక్క తెరవటం తమ మామూలు జీవితాన్నో వింత మలుపు తిప్పుతుందని ఏమాత్రం ఊహించినా, అలా రిక్వెస్టు చేసేవాడు కాదు.

కిటికీరెక్క తెరిచాడు ప్రహ్లాద్. కిటికీలో నుంచి వినీలాకాశం. ఎదురింటి డాబా కన్పిస్తూంది. యథాలాపంగా ఎదురింటి డాబా కేసి చూశాడు ప్రహ్లాద్. క్షణం.... క్షణ కాలంలో మహోధృత జలపాతం నుంచి ఉత్పన్నమయ్యే పదివేల వాల్టుల విద్యుత్తు అతని నరనరాల్లో ప్రవహించింది.

"శివా! మేడమీద...." ఆ తర్వాత చెప్పటానికి వీల్లేక చిన్నగా అరిచాడు ప్రహ్లాద్. చటుక్కున డాబామీదికి దృష్టి సారించాడు నమశ్శివాయ.

ఎదురింటి డాబా మీద ఎవ్వరో అమ్మాయి. గాలికి చీర కొంగు రెపరెపలాడుతోంది. వీధిలైటు లేకపోవడంతో ఆమె ఆకారం అస్పష్టంగా కన్పిస్తూంది. ఆమె కురులు అప్పుడప్పుడు ఆమె చెంపలని గిలిగింతలు పెడుతున్నాయి. ఆమె కేశపాశాల్లోని తెల్లటి మల్లెపూలు చీకటిలో కొట్టవచ్చినట్లు కన్పిస్తున్నాయి. పసుపు పచ్చరంగు చీర కట్టుకుందామె. మల్లెపూల సువాసనని, మరింకేదో వింత వాసనని జమిలిగా గాలి మోసుకొస్తూంది.

"ఆవిడ ఎదురింటాయన భార్య కాబోలు- అలా చూడటం పాపం! కిటికీ రెక్క మూసేయ్" ప్రహ్లాద్ భుజంమీద చేయి వేసి అన్నాడు నమశ్శివాయ.


వాళ్ళ అ. ఆ.లని పెళ్ళికాని యువతుల వరకే పరిమితం చేసుకొనటంతో, అంతటితో అక్కడికా విషయాన్ని వదిలేశారు. వారా విషయాన్ని పూర్తిగా వదిలేసివుంటే కథ ఇంకోలా వుండేది.

2

మరుసటి రోజు ఉదయం తొమ్మిదిన్నర గంటలకి....

కాలేజీకి వెళ్ళడానికి సిద్ధమవ్వసాగారు ప్రహ్లాద్, నమశ్శివాయ. రాత్రి సంగతి అప్రయత్నంగా గుర్తుకొచ్చింది ప్రహ్లాద్‌కి. తక్షణం తమ గది కిటికీలో నుంచి డాబాకేసి చూశాడు.

కిటికీలోనుంచి డాబామీది గది స్పష్టంగా కన్పిస్తుంది. ఆ 'ఎదురింటాయన' గది



బయటికొచ్చాడు. ఆఫీసుకి వెళ్ళే ప్రయత్నంలో వున్నట్లు అతని రూపురేఖలు చెబుతున్నాయి.

"శివా! సెండాఫ్ యివ్వటానికి 'ఆవిడ' బయటకొస్తుంది ఇప్పుడు- చూద్దాం" నమశ్శివాయతో అన్నాడు ప్రహ్లాద్.

ఇద్దరూ ఆ డాబాకేసి చూడసాగారు- అత్యంతాసక్తితో.

వాళ్ళకి నిరాశే ఎదురైంది. అంతకంటె దారుణమేమిటంటే 'అతను' గదికి తాళమేసి వెళ్ళిపోయాడు.

"హారిబుల్!" నమశ్శివాయ నోట్లోనుంచి వచ్చాయా మాటలు. "దుర్మార్గుడు! భార్యని గదిలో పెట్టి, తాళమేసి, ఆఫీసుకెళ్తున్నాడు. ఎంత అనుమానపు మనిషో!" ప్రహ్లాద్ ఆశ్చర్యంగా అన్నాడు.

కాలేజీకెళ్ళి, క్లాసులో కూర్చున్నప్పటికీ జరిగిపోయిన రాత్రి-పసుపురంగు చీర—మల్లెపూలు—గదికి తాళం—వరుసగా అన్నీ గుర్తుకు రాసాగాయి. పాఠాలమీద శ్రద్ధ చూపించలేకపోయారు.

"అవేదో కథలో చదివాను. ఒకావిడని గదిలో పెట్టి, తాళమేసి వెళ్ళిపోతుంటాడు వాళ్ళాయన. అనుమానపు మొగుడలా చేశాడనుకొని. దారినపోయే దానయ్య ఆమెని బయటికి తప్పించేస్తాడు. తీరాచూస్తే ఆమె పిచ్చిది" ప్రహ్లాద్—చెవి దగ్గరకు చేరి, చిన్నగా చెప్పాడు నమశ్శివాయ.

"ఛ! అంతఅందమైన అమ్మాయికి పిచ్చా! ఊహించటానికి బాధేస్తుంది" అన్నాడు ప్రహ్లాద్.

ఆరోజు సాయంత్రం కాలేజీ విడిచిపెట్టిన తర్వాత, 'డ్యూటీ'కి వెళ్ళకుండా, ఇంటి ఓనర్ దగ్గరకు చేరారు మిత్రులిద్దరూ.

చాలా తెలివిగా సంభాషణ ప్రారంభించాడు ప్రహ్లాద్. "ఆ ఎదురింటాయనకి పెళ్ళయ్యిందా అండీ?"

అనుమానంగా చూశాడు ఓనర్ హనుమంతరావ్. "ఆ వివరాలు మీకెందుకు?"

"అబ్బే, మరేంలేదంటీ! ఆయన 'మన' వాడైతే, మా ఎరికలో వున్న సంబంధాన్ని సెటిల్ చేద్దామని" మధ్యలో కల్పించుకొని ఓనర్ అనుమానానికి అడ్డుకట్ట వేశాడు నమశ్శివాయ.

ఫక్కున నవ్వాడు ఓనర్. "అతనికి పెళ్ళి లేదూ—పెటాకులూ లేవూ!"


"ఆయన ఒక్కడేనాండి ఇక్కడుంటుంది?" ప్రహ్లాద్ అడిగాడు.

ఆ ప్రశ్నకి అతను సమాధానమిచ్చే లోపలే ఇంట్లో నుంచి పిలుపు రావటంతో లోపలికెళ్ళిపోయాడు ఓనర్ హనుమంతరావ్.

* * *

## తొందరపాటు

అరగంట ఆలస్యంగా ఆఫీసుకు వచ్చిన ఎటెండర్ సింహాచలాన్ని తన రూమ్‌లోకి పిలిచి గురునాథం చిందులు త్రొక్కడం ప్రారంభించాడు. ఆడిట్ జరుగుతోందని తెలిసికూడా ఆలస్యంగా రావడం క్షమించరాని నేరమన్నాడు. - బుద్ధి లేదన్నాడు. చురుకుతనం లేదన్నాడు. - శుద్ధ బుద్ధావతారం అన్నాడు. చేతకాని చవటవన్నాడు. ఇంకా యింకా ఏమేమో అన్నాడు. కోపం పట్టలేక టేబిల్ మీద వున్న ఫైల్స్ సింహాచలం మీద విసిరికొట్టాడు. అలిసిపోయి గ్లాసుడు మంచినీళ్ళు త్రాగి కుర్చీలో చతికిలబడ్డాడు.



ఉదయం లేచిందగ్గరనుంచి చికాకుగా వుంది. పాలు తేవటానికి బూత్‌కి వెళ్ళిన నానిగాడు తను ఆఫీసుకు బయలుదేరేవరకు రాకపోయేసరికి కాఫీ కూడా తాగకుండా వచ్చేశాడు. లాండ్రీవాడు చొక్కా బొత్తాలు ఊడగొట్టేశాడు. జోడు బెల్టు తెగిపోయింది. వీటన్నిటినీ మించి యింతలా అరచినా నోరు కదపకుండా శిలా ప్రతిమలా నిలబడ్డ సింహాచలాన్ని చూస్తే యింకా చిర్రెత్తుకొచ్చింది. పైకిపో అని కసిరాడు. అప్పుడు కూడా కదల్లేదు. తల వంచుకుని నిలబడ్డాడు. ఇంతలో ఫోను మ్రోగింది. విసురుగా ఫోను అందుకున్నాడు. అవతలి వైపునుంచి శ్రీమతి మాట్లాడుతోంది. పాలు తీసుకురావటానికివెళ్ళిన నానికియాక్సిడెంట్ అయిందని. ఆ దారంట ఆఫీసుకు వెళ్తున్న ఎటెండర్ సింహాచలం నానిని ఆటోలో తీసుకువెళ్ళి హాస్పిటల్‌లో అడ్మిట్ చేయించి యింటికి వచ్చి తనతో సంగతి చెప్పి ఆఫీసుకు వెళ్ళాడని. తను హాస్పిటల్ నుంచి మాట్లాడుతున్నానని.

గురునాథం ఫోను పెట్టి యిటు తిరిగేసరికి "అయ్యగారు. చినబాబుకి ఏం ఫరవాలేదయ్యగారు. సాయంత్రానికి పంపించేస్తారన్నారయ్యా" అన్న సింహాచలానికి రెండు రూపాయలిచ్చి "నువ్వో కప్పు కాఫీ తాగి నాకో కప్పు తీసుకురా" అన్నాడు గురునాథం మనస్సులోనే సింహాచలానికి వెయ్యి ధన్యవాదాలర్పించుకుంటూ.

—ఓ. ఆర్. కె. రావ్

"చెల్లెలే" సిగరెట్ వెలిగిస్తూ చెప్పాడు ప్రహ్లాద్.

"చెల్లెలయితే మటుకు? ఆ ఎదురింటతను నంబర్ వన్ దుర్మార్గుడు" ఖండితంగా అన్నాడు నమశ్శివాయ.

"ఆ అమ్మాయి మోస్ట్ బ్యూటిఫుల్ అయివుండాలి. చాలా సుకుమారంగా ఎండపొడ ఎరగకుండా పెంచుకున్నాడేమో చెల్లెల్ని?" నవ్వి అన్నాడు ప్రహ్లాద్.

"ఏం కాదు. ఆ అమ్మాయి అందవికారమైనదేమో! ఆ రూపాన్ని చూసి భయపడతారని...."

నమశ్శివాయ మాటలు నమ్మబుద్దెయ్యలేదు ప్రహ్లాద్‌కి. "డామిట్! నువ్వూహించేది సెంట్ పర్సెంట్ రాంగ్. అయినా నేనాశించిందే నిజమైతే. ఇంకా సేపటిలో మళ్ళీ డాబామీది కొస్తుందా పిల్ల."

రాత్రి పదకొండు వరకూ దమ్ము మీద దమ్ములాగిస్తూ. కిటికీలో నుంచి ఆ డాబా కేసే పరీక్షగా చూస్తూ కాలక్షేపం చేశారు.

మళ్ళీ అదే దృశ్యం.... కానీ ఈసారి తెల్లటి "మిల్కీవే" డ్రెస్‌లో "పొరుగింటిపిల్ల"....అయిదు నిమిషాలు అటూ—యిటూ తచ్చాడింది.

అ. ఆ కి లైసెన్స్ రావటంతో ఆ రాత్రి ఆ బ్రహ్మచారి కుర్రాళ్ళిద్దరికి చాలాసేపటి వరకూ నిద్ర రాలేదు.నిద్ర వచ్చిన తర్వాత వాళ్ళ కలల నిండా ఆ పొరుగింటి పిల్లే.

ఆ అమ్మాయి అదృష్టానికి అసూయ పడ్డాయి గోడమీది కేలండర్‌లోని తారల బొమ్మలు.

* * * *

"ఎదురింటతను రూమ్‌కి తాళమేసి. ఆఫీసుకి వెళ్ళిపోతున్నాడు." కిటికీలో నుంచి చూసి. చెప్పాడు నమశ్శివాయ.

"అయితే ఇవ్వాళ మనం వాళ్ళింటికెళ్ళి. చూద్దామా అమ్మాయిని" అడిగాడు ప్రహ్లాద్.

"చూద్దాం" సింపుల్‌గా అనేసి. ఎదురింటతనికేసి దీక్షగా చూడసాగాడు నమశ్శివాయ. "రాత్రి మనం చూసిన పిల్ల పోలికలు ఎక్కువగా ఉన్నాయి ఇతనిలో. ఖచ్చితంగా అతనా అమ్మాయికి అన్నయ్యే."

"ఎన్నేళ్లుంటాయంటావ్ అందానికి!" అడిగాడు ప్రహ్లాద్.

"వయసు. సొగసు అన్నీ తెలుసుకుందాం. కంగారుపడకు బ్రదర్."

నమశ్శివాయ మాటలకినవ్వాడు ప్రహ్లాద్. ఎదురింటతను గేటు తెరచి. బయటి కొచ్చేశాడు. చేతిలో బ్రీఫ్ కేస్‌తో రోడ్డు వైపు వడివడిగా అడుగులేశాడు.

"ఇదే మంచి సమయం" చిన్నగా హమ్ చేస్తూ. ఎదురింట్లోకి వెళ్ళారు మిత్రులిద్దరూ.

క్రింది వాటాలో ఎవరూ వుండటంలేదు. మొత్తం డాబా అంతా అతనికిందే వుంది. "ఏదో మంచి జాబ్ చేస్తున్నట్లున్నాడు గురుడు" రోడ్ క్రాస్‌చేసి. గేటుతలుపు తెరుస్తూ అన్నాడు ప్రహ్లాద్.

తమనెవ్వరూ చూడలేదనే ధీమాతో. వారా యింట్లోకి వెళ్ళారు. కాని వారిని గమనించిన వ్యక్తి ఒకే ఒకతను వున్నాడు. అతను-ప్రహ్లాద్. నమశ్శివాయల ఇంటి ఓనర్.

* * *

మేడమెట్లు ఎక్కి, అతను వుండే గది వైపు నడిచారు ప్రహ్లాద్. నమశ్శివాయ.

ఇల్లు తాళమేసివుంది. డోర్ ప్రక్కనే వున్న కాలింగ్ బెల్ నొక్కుతూ. అన్నాడు నమశ్శివాయ. "ఇంట్లో అందం వున్నట్లయితే. రెస్పాన్స్ వస్తుంది"

అతడి అంచనా నిజమైంది. కాలింగ్ బెల్ నొక్కబడ్డ మరుసెకను "హూ ఈజ్ దట్ సైడ్?" అన్న మృదుమధురమైన స్వరం వినిపించింది.

"యురేకా" అని అరవబోయి. బలవంతాన తననుతాను తమాయించుకున్నాడు. నమశ్శివాయ. "హలో మేడమ్. ఒకసారి బయటికి రాగలరా?" అడిగాడు నమశ్శివాయ.

ఆ ప్రశ్నకి సమాధానం వచ్చే లోపలే "శివా అటు చూడు. కొంపలు పడిపోతున్నాయి" అంటూ అరిచాడు ప్రహ్లాద్.

నమశ్శివాయకి అర్థంకాక "ఏంట్రా" అన్నాడు.

"త్వరగా దిగి చావరా ఇడియట్! అతను మళ్ళీ ఇటువైపే తిరిగి వస్తున్నాడు." చెబుతూనే. అంగకి రెండు మెట్లచొప్పున దిగాడు ప్రహ్లాద్.

మేడ మెట్లు దిగుతూ. వీధి మలుపుకేసి చూసిన నమశ్శివాయకి 'అతను' కంగారుగా రావటం కనిపించింది.

నిమిషకాలంలో వారిద్దరూ గేటు అవతల వున్నారు.

ఆయాసంతో రొప్పుతూ "ఇంట్లో దొంగలుపడితే పోలీస్‌స్టేషన్లో అలారం మ్రోగినట్లు. మనమిక్కడ కాలింగ్ బెల్ నొక్కితే తనకి తెలిసేటట్లు ఎరేంజ్ చేసుకున్నాడేమో దుర్మార్గుడు" అన్నాడు నమశ్శివాయ.

"ఏమో! ఈ మధ్య 'అలారమ్ సిస్టమ్' బాగా డెవలప్ అయింది కదా" నుదుటికి పట్టిన చెమటని జేబు రుమాలుతో తుడుచుకొంటూ. చెప్పాడు ప్రహ్లాద్.

ఇంతలో అతను అక్కడికొచ్చాడు. తన ఇంటి ముందు ఆయాసంతో రొప్పు

తన్ను ఇద్దరు యువకులని చూసేసరికి అనుమానం కలిగినట్టుంది. ఆల్సేషియన్ డాగ్‌లా సీరియస్‌గా చూశాడు.

"యస్మన్!" చిన్నగా పెదవుల మాటునే గొణిగాడు నమశ్శివాయ.

"నో డౌట్" సమర్థించాడు ప్రహ్లాద్.

* * *

"ఏంటయ్యా! ఎదురింట్లో ఏమిటి మీకు పని?"

వార్నింగ్ లేకుండా వచ్చిపడ్డ తుఫాన్‌లా వున్న ఆ ప్రశ్నకి తడబడ్డారు ప్రహ్లాద్. అలాంటి ప్రశ్నని వారిద్దరే మాత్రం వూహించలేదు.

"నిన్న సాయంత్రం అన్నాం కదండీ మీతో! అతనికి సంబంధం...." నమశ్శివాయ వాక్యం పూర్తి కాకుండానే అడ్డువచ్చాడు ఇంటి ఓనర్.

"అతడెళ్ళిపోయాక ఎవరితో మాట్లాడదామని మీరెళ్ళింది?"

"అదేమిటండీ! వాళ్ళింటో ఆయన వెళ్లాక...." ప్రహ్లాద్ మాటలకి నవ్వకా వచ్చాడు ఇంటి ఓనర్. "అతనొక్కడే ఆ యింట్లో వున్నాడు. ఆ దాదా మొత్తానికి అతనొక్కడే ప్రాణికోటి."

శరీరంలోని రక్తమంతా పిండివేయబడ్డట్లు నిల్చిపోయారు ఆ ఇద్దరు యువకులు.

"ఇప్పుడు చెప్పండి! మీ ఇద్దరి కమామిషూ! ఎదురింటతను లేనప్పుడు మీరా మేడ ఎక్కటం...." ప్రశ్నా శరాలని కురిపించసాగాడు ఇంటి ఓనర్.

"అదే.. తెలియక సార్" పాలిపోయిన మొహాన చిరునవ్వు పులుముకొంటూ చెప్పాడు నమశ్శివాయ.

* * * *

"ఏ పోలీస్ ఇన్‌స్పెక్టరో కావలిసినవాడు ఖర్మకాలి యిలా మనింటి ఓనర్ అయ్యాడు" ఓ గంట తర్వాత ఓనర్ హనుమంతరావ్ క్షమించి బయటికొస్తున్నప్పుడు చెప్పాడు ప్రహ్లాద్.

"సర్లే. ఓనర్ సంగతలావుంచు. 'అందం' సంగతి తేల్చు" అన్నాడు నమశ్శివాయ.

"నిన్న మొన్న మనం చూసిన ఆ అమ్మాయి లోపల తప్పకుండా వుండే వుంటుంది. లేకపోతే ఎలా మాట్లాడగలుగుతుంది లోపలినుంచి!"

ప్రహ్లాద్ వాదనలో నిజం వుందనిపించింది నమశ్శివాయకి "కానీ ఆ యింట్లో అతనొక్కడే వుంటున్నాడు. అది ఆలోచించు."

"నువ్వన్నది నిజమే కాని ఆ యింట్లో ఒక ఆడపిల్ల వుండటం మాటకి మారు పొల్లు నిజం. ఏ కారణాల వలనో ఆమె బయటపడటం లేదు. ఆ కారణాలేమిటో

## ప్రేమ జాడ్యం

నేను నిన్ను తల్చుకునే అవకాశం లేదు. నీవు మాత్రం నన్ను తల్చుకుంటూ ఉండు. చైతన్యం అంటే స్మరించడమే అవుతుంది. నా చేతన్యాన్ని నీవు హరించివేశావు. ఇక నేను నిన్ను తల్చుకోవడం ఎలా సంభవం?

స్మర్తవ్యో౽హం త్వయా కాంతే

న స్మరిష్యామ్యహం తవ।

స్మరణం చేతసో ధర్మః

తచ్చేతో భవతా హృతమ్॥

అని ప్రేమికులు అంటున్నారంటే చైతన్యం కోయ ప్రమాణాన్ని గుర్తించిన అవస్థలో ఉండి ప్రియురాళ్ళు హెచ్చరిస్తున్నారన్న మాట.

—శ్రీహరి

మనం తెలుసుకోవాలి" స్థిరత్వాన్ని నింపుకొన్న స్వరంతో చెప్పాడు ప్రహ్లాద్.

ఆ "అందం" వెనక దాగివున్న కథని తెలుసుకోవడం వారికి అణుమాత్రం ప్రయోజనాన్ని కూడా కలిగించదు. చాలా మంది నగరు కుర్రాళ్ళకి వుండే లక్షణమే వారికి వుంది—అందాల గురించి తెలుసుకోవాలన్న ఉత్సుకత. ఉబలాటం.

### 3

రాత్రి పది గంటలు దాటుతోంది. స్ట్రీట్ మెర్క్యురీలైటు క్రీనీడలో నిలబడివున్నారు ప్రహ్లాద్. నమశ్శివాయ.

"ఈ కేసుగాని సక్సెస్ అయితే డిగ్రీ కంప్లీట్ చేసిన తర్వాత డిటెక్టివ్ ఏజన్సీ పెడదాం" నవ్వుతూ అన్నాడు నమశ్శివాయ.

"వాళ్లేరా నీ జోక్సు. చుప్ రహో" చిరాకుపడ్డాడు ప్రహ్లాద్. ఆ మాటకి మౌనం వహించాడు నమశ్శివాయ. కాని ఎంతో సేపు నిశ్శబ్దంగా వుండలేకపోయాడతను. అతను చెయ్యలేని పనుల్లో అదొకటి. నోటి కండరాలెప్పుడూ కదులుతుంటేగాని నమశ్శివాయకి సంతృప్తి వుండదు. "ఇంత రాత్రివేళ దొంగతనంగా మేడ ఎక్కితే ఎవరైనా అనుమానించరా?" ప్రహ్లాద్‌ని అడిగాడు.

"అవన్నీ తర్వాత ఆలోచిద్దాం. ముందు 'అందం' బయటికి రానీ" అన్నాడు ప్రహ్లాద్.

ఇంకో అరవై నిముషాల కాలం ఖతం చేసిన తర్వాత. డాబా మీదికి ఆ అమ్మాయొచ్చింది.

ప్రస్తుతం నమశ్శివాయ. ప్రహ్లాద్ మేడ వెనక భాగాన వున్నారు. "కమాన్! పంపు గొట్టం పట్టుకుని పైకి ఎక్కుదాం. ఆ అమ్మాయిని పలకరించి. బయటపడటానికి ఆమె ఎందుకు భయపడిందో తెలుసుకుందాము" అంటూ పైప్‌లైన్ పట్టుకొని పైకెగబాక ప్రారంభించినాడు ప్రహ్లాద్. అతడ్ని ఫాలో అయ్యాడు నమశ్శివాయ.

అందం మిస్టరీ గూర్చి తెలుసుకోబోతున్నామన్న వుత్సాహం నమశ్శివాయని నిలవనీయలేదు.

మెల్లిగా డాబాపైకి చేరుకున్నారు మిత్రులిద్దరూ. ఆ అమ్మాయి వెనక్కి తిరిగి వుంది.

నమశ్శివాయ ఆనందం కాస్తా చిన్న ఆయన రూపంలో వచ్చింది. "హలో మేడమ్!"

ప్రహ్లాద్ వారించబోయే లోపలే జరగవలసిన డామేజీ కాస్తా జరిగిపోయింది.

ఆ పిలుపు వినబడ్డ మరుక్షణాన "అందం" పులిని చూసిన లేడికూనలా యింట్లోకి పరుగుతీసింది.

జరగబోయే నష్టాన్ని వూహించుకొని బిడిసిపోయాడు ప్రహ్లాద్ 'ఆ అమ్మాయి లోపలికెళ్ళి. అతడ్ని పిల్చుకొస్తే...' ఆ ఆలోచన వచ్చిన మరుక్షణం ఆలస్యం చేయకుండా వచ్చిన దోవ పట్టాడు ప్రహ్లాద్.

ఇంతలో తలుపు చప్పుడు వినిపించింది. ఆ శబ్దానికి అదిరిపడ్డ నమశ్శివాయ పైప్‌లైన్ పట్టుకొని క్రిందికి దిగబోయి భయంతో పట్టు వదిలేశాడు.

అంతే! మెరుపుకు రెట్టింపు వేగంతో జర్రున జారాడు నమశ్శివాయ. కొద్దిసేపటి పాటు అతనికేమీ అర్థం కాలేదు. అర్థమయ్యే లోపల అతను స్పృహతప్పిపోయాడు. విరిగిన కాలి ఎముక బయటికి పొడుచుకొచ్చింది.

* * *

"ఎలా జరిగిందిది?" నమశ్శివాయ చేతికి

# సుభాషితాలు

కొంతవరకైనా ఇతరుల కోసం జీవించని వాడు తన కోసమూ జీవించలేడు.

—మొనాయిస్నె

* * *

కష్టపు రోజుల వంటి గురువు లేడు!

—డిజ్రేలీ

* * *

అర్థం కానంత సంక్షిప్తంగా మాట్లాడకు!

—ట్రైరన్ ఎడ్వర్డ్స్

* * *

మనిషి ఎక్కడ ఉన్నాడు అని కాదు. ఏ దిశగా పోతున్నాడు అనేది ముఖ్యం.

—ఓ వెబ్ల్యు హోమ్స్

* * *

కొత్తవాళ్ళను చూస్తే కుక్కలు మొరిగినట్టు గొప్ప వాళ్ళను జనం గేలి చేస్తారు.

—సెనెకా

* * *

మూఢ విశ్వాసాలు లేని వారికి మృత్యు భయం ఉండదు.

—గురు నానక్

* * *

దూర తీరాలు చేర్చేందుకు పుస్తకాన్ని మించిన నౌక లేదు.

—డికెన్సన్

* * *

వ్యక్తిగా ప్రతి వారినీ గౌరవించు. కానీ ఎవరినీ విగ్రహంగా మార్చకు!

—ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

* * *

తెలివైనవాడు పుస్తకాలే కాదు. జీవితం కూడా చదువుతాడు.

—లిన్ యుటాంగ్

* * *

మూర్ఖత నుంచి అనుభవం. అనుభవం నుంచి వివేకం కలుగుతాయి!

—సాదాగ్రైలే

* * *

పరులను జయించినవాడు బలవంతుడు. తన్ను తాను జయించిన వాడు శక్తిమంతుడు.

—లావోత్జు

* * *

శాంతంగా మాట్లాడు. చేతిలో పెద్దకర్ర పట్టుకొని వెళ్ళు. నువ్వు చాలా దూరం వెళ్ళగలవు!

—రూజ్‌వెల్ట్

సేకరణ:

ఎ.ఎస్.ఎస్. శంకరరావు

---

ఇంజక్షన్ చేస్తూ అడిగాడు డాక్టర్.

"పొరబాటున కాలు స్లిప్ అయ్యి...." తల పంచుకొని సమాధానం చెప్పాడు ప్రహ్లాద్.

"అబ్బా!" ఇంజక్షన్ చేస్తుంటే మూలిగాడు నమశ్శివాయ. అతని కాలికి సిమెంట్ పట్టీ కట్టబడివుంది.

నమశ్శివాయ స్పృహ తప్పిన తర్వాత ఏంచెయ్యాలో తోచలేదు ప్రహ్లాద్‌కి. చివరికి ధైర్యం చేసి అతనిని మోసుకుంటూ కొంత దూరం వెళ్ళేసరికి రిక్షా కనిపించింది. రిక్షాలో నమశ్శివాయని తీసుకొచ్చి హాస్పిటల్‌లో చేర్పించాడు.

"ఇంక రెండురోజులు ఇక్కడే వుండనియ్యి పేషంట్‌ని" సిరంజ్‌ని క్లీన్ చేస్తూ చెప్పాడు డాక్టర్.

మౌనంగా తలాడించాడు ప్రహ్లాద్. డాక్టర్ ఆ రూమ్‌నుంచి బయటికెళ్ళిపోయాడు.

"అనవసరంగా ఈ రొంపిలోకి దిగినిన్నిలా...." ప్రహ్లాద్ కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి.

"ఛ ఛా! నీదేముంది ఇందులో? ఏదో కుర్రతనంకొద్దీ సరదాపడ్డాం...."

నమశ్శివాయ మాటలకి పేలవంగా నవ్వాడు ప్రహ్లాద్. "అయ్యిందేదో అయ్యింది. ఇక ఆ రూమ్ వెకేట్ చేసి వేరే రూమ్‌కి షిఫ్ట్ అయిపోదాం."

ప్రహ్లాద్ మాటలు విని. "వాటే గ్రేట్ షేమ్ టు అజ్! ఈ జూనియర్ డిటెక్టివ్స్‌కి పరాజయమా! అది నూరైనా. నూరు ఆరైనా ఆ అందం కథ తెలుసుకోవాలి" దృఢంగా చెప్పాడు నమశ్శివాయ.

ఏమీ మాట్లాడలేకపోయాడు ప్రహ్లాద్. చాలాసేపటివరకూ ఆ అమ్మాయిగురించే ఆలోచించాడు.

నర్స్ లోపలికొచ్చి చెప్పింది." లీవ్ ద పేషంట్ ఎలోన్."

## 4

హాస్పిటల్ బయట కొచ్చేసరికి తూర్పున ఉదయపుష్పంవిచ్చుకొని,వెలుగు రేఖలని వెదజల్లుతోంది.

"రిక్షా కట్టమంటారా బాబూ!" బెల్ మోగిస్తూ ప్రహ్లాద్‌ని అడిగాడు రిక్షావాలా.

ఆలోచననుంచి బయటపడి అతనికేసి పరీక్షగా చూసాడు ప్రహ్లాద్. తమని హాస్పిటల్‌కి తీసుకొచ్చినవాడే. "ఊఁ. నెహ్రూ నగర్‌కి పోనీ" రిక్షా ఎక్కుతూ చెప్పాడు.

"మీ స్నేహితుడికి ఎలాగుంది బాబూ?" రిక్షా తొక్కుతూనే అడిగాడు రిక్షావాలా.

"బాగానే వుంది" అన్యమనస్కంగా చెప్పాడు ప్రహ్లాద్.

"కాలెలా విరిగింది బాబూ! అరకూతుళ్ళకోసం విరగ్గొట్టించుకున్నారా ఏంది?"

రిక్షావాడి ప్రశ్నలకి అదిరిపడ్డాడు ప్రహ్లాద్. ఆ క్షణాన అతనికి ఆ "రిక్షావాలా" మారువేషం వేసుకొచ్చిన సి.ఐ.డి. ఆఫీసర్‌లా కనబడ్డాడు.

"అబ్బే. అదేమీ కాదులే" సమాధానం చెబుతుంటే. నాలిక తడబడింది.

"ఏటో బాబూ! ఈ కాలం కుర్రాళ్ళు!!" నిట్టూరుస్తూ. పెద్దగొంతుతో అన్నాడు రిక్షావాలా.

"నెహ్రూనగర్‌లో ఎక్కడికి పోనిమ్మంటారు?" మళ్ళీ తనే అడిగాడు.

"హనుమంతరావుగారి ఇల్లు.... అదే పచ్చడాబా ఎదురుగా" చెప్పాడు ప్రహ్లాద్.

"ఏంటీ! పచ్చడాబా ఎదురిల్లా? అయ్‌బాబోయ్" అన్నాడు రిక్షావాలా.

రిక్షావాలా మాటలేమీ అర్థం కాలేదు ప్రహ్లాద్‌కి.

"ఇప్పుడర్థమైంది బాబూ! మీ స్నేహితుడి కాలెలా విరిగిందో" గొప్ప రహస్యం కనుక్కున్నట్లు మొహం పెట్టి. సీరియస్‌గా అన్నాడు రిక్షావాలా.

ఒక్కసారిగా అదిరిపోయాడు ప్రహ్లాద్. రక్తం వేగంగా అతని నరనరాల్లో ప్రవహించింది. గుండె ఎగ్జయిట్‌మెంట్‌తో రెట్టింపు వేగంతో కొట్టుకోసాగింది.

"మీ స్నేహితుడు ఆ డాబామీద పిల్లనే చూసుంటాడు. అప్పుడు కాలిరగ్గొట్టుకున్నాడు. నిజమే కదా బాబూ" వెనక్కి తిరిగి అడిగాడు రిక్షావాలా.

"అవును! సెంట్ పర్సెంట్ కరక్ట్. ఆ అమ్మాయి ఎవరో తెలుసా?" ఉత్సుకత పుట్టిస్తున్న స్వరంతో అడిగాడు ప్రహ్లాద్

"దెయ్యం !!"

"వ్హాట్?" నమ్మలేకపోయాడు ప్రహ్లాద్. భూమ్యాకాశాలు ఒక్కసారిగా అతని కళ్ళముందు గిర్రున తిరిగాయి. ఆ అమ్మాయి గుర్తుకొచ్చింది.

"అవును బాబుగోరూ! రోజూ రాత్రేళ ఆ అదకూతురు కనిపిస్తుంటాది. ఆ పిల్లని చూసి. చాలామంది మీ స్నేహితుడిలాగే దడుసుకున్నారు బాబూ!" రిక్షా భారంగా కదులుతుంది. రిక్షా చెయిన్ వికృతంగా చప్పుడు చేస్తుంది.

తాను చూసింది దయ్యాన్నా? తెల్లటి డ్రస్‌లో మొన్న కన్పించింది! అంటే —? నో డౌట్. షి ఈజ్ డెవిల్. బహుశా కామినీ పిశాచి. శరీరాన్ని చిరుచెమట్లు క్రమ్ముకున్నాయి ప్రహ్లాద్‌కి. "ఆ దయ్యం కథేమిటి?" వణుకుతున్న పెదాలతో అడిగాడు.

"అదో పెద్ద కథ బాబూ! ఏడెనిమిదేళ్ళ

క్రితం ఆ పచ్చ డాబాలో ఓ పడుచు జంట వుండేది. సాలాసార్లు నా రిక్షా ఎక్కారు. ఆ పిల్ల.... అబ్బో. మాయందంగా వుండేది. 'సిన్మాటార్'లా వుండేది. ఆ మొగ ఎదవే దుర్మార్గపు సచ్చినోడు. ఆ పిల్లని నానా తంటాలు పెట్టేవాడట. ఆ యమ్మ 'సీతమ్మ తల్లిలా' అవన్నీ భరించింది. చివరికా నాడు ఆ పిల్లని కిరసనాయిలేసి తగలెట్టేసినాడు. అప్పట్నుంచి అప్పుడప్పుడూ ఆ డాబా మీద ఆ యమ్మ కనిపిస్తుంటుంది."

రిక్షావాడి మాటలకి స్తబ్ధుడైపోయాడు ప్రహ్లాద్. 'అందానికి. 'అతని'కి సంబంధం లేదు. ఒక దయ్యాన్ని తామిన్నాళ్ళూ చూశారు. నిజంగా దయ్యాలున్నాయా? దయ్యమే అయితే రాత్రి తమకేమీ హాని చెయ్యలేదే! నమశ్శివాయకి కాలు ఫ్రాక్చర్ అయ్యింది. ఇదంతా ఆ డెవిల్‌వల్లే' పరిపరి విధాల ఆలోచించసాగాడు ప్రహ్లాద్. ఇంతలో అతనికి సడన్‌గా స్ట్రయికయ్యింది 'నిన్న ప్రొద్దున్న తాము కాలింగ్ బెల్ నొక్కితే. లోపలినుంచి రెస్పాన్స్ వచ్చింది. అంటే—' అతడికొచ్చిన సందేహం మరుక్షణంలో పటాపంచలైంది 'దయ్యాలకి అతీతశక్తులుంటాయి. అవేదైనా చెయ్యగలవు!'

రిక్షా నెహ్రూనగర్ చేరుకొంది. రిక్షావాడికి డబ్బులిచ్చి. తన రూమ్ వైపు నడిచాడు ప్రహ్లాద్.

తన ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేసిన అతనికేసి రెండు కళ్ళు కోపంగా చూస్తున్నాయి. ఆ కళ్ళల్లో కసి. క్రోధం.... ద్వేషం.

* * *


"దయ్యమా?" పకపక నవ్వాడు నమశ్శివాయ. "ఇడియెట్! అన్‌ఎడ్యుకేటెడ్ పీపుల్ లాగా దయ్యాలని. భూతాలని భయపడటమేమిటి? నాన్సెన్స్ వాడెవరో ఏదో చెబితే నమ్మెయ్యడమేనా?"

నమశ్శివాయ మాటలు పట్టించుకోలేదు ప్రహ్లాద్. "కాదురా! అతనొక్కడే ఆ యింట్లో వుంటున్నాడు. రోజూ రాత్రి ఓ అమ్మాయి. అదే దయ్యం కనిపిస్తుంది."

"ఇక నవ్వడానికి నాకు ఓపిక లేదమ్మా! దయ్యమైతే. రాత్రి మనకు భయపడి. ఎందుకు పారిపోతుంది? అది ఆలోచించు" చెప్పాడు నమశ్శివాయ.

"నువ్వు ఎన్నైనా చెప్పు. దయ్యాన్నే చూశాము" మొండిగా వాదించసాగాడు ప్రహ్లాద్.

ఆ వాదన ఆ సాయంత్రం ఏడు గంటల వరకూ నడిచింది. "సరే ఇవ్వాళే వెళ్ళి. టెస్ట్ చేస్తాను" తీవ్రంగా అన్నాడు ప్రహ్లాద్.




నమశ్శివాయ ఏదో చెప్పబోయేలోపలే ప్రహ్లాద్ బయటకి నడిచాడు.

* * *

రాత్రి పదిన్నర దాటినా నిద్రపట్టలేదు ప్రహ్లాద్‌కి. కళ్ళు మూసుకుంటే. ఆ అమ్మాయే కనబడుతోంది. "నిజంగా దయ్యాలున్నాయా?" అన్న ప్రశ్న అతడి మెదడుని కొరుక్కుతింటోంది.

గాలి నిశ్శబ్దంతో గుసగుసలాడుతోంది. గడియారపు ముళ్ళు 'టిక్. టిక్' మంటూ భారంగా కదులుతున్నాయి. ఆ గదిని అలుముకొన్న చీకటి నుంచి ఎవరో తనని గమనిస్తున్నట్లున్న అనుభూతి ప్రహ్లాద్‌ని భయపెట్టింది.

వెంటనే లేచి లైటువేసాడు ప్రహ్లాద్. కాంతి ఆ గదిలోని చీకటిని. అతడి మనసులోని భయాన్ని పారద్రోలింది.

పడుకోవటానికి విఫలయత్నం చేశాడు ప్రహ్లాద్.

ఇక లాభం లేదనుకొని. లేచి. మంచినీళ్ళు త్రాగి. సిగరెట్ ముట్టించాడు. కిటికీ రెక్క గాలికి అటూ ఇటూ కొట్టుకుంటుంది. అప్రయత్నంగా అతని కాళ్లు కిటికీ వైపు నడిచాయి. కిటికీ రెక్క తెరిచేసరికి. గాలి లోపలికి దూసుకొచ్చింది.

డాబామీద దయ్యం(?).... చేతులు సాచి 'రా రా' అని ఆహ్వానిస్తోంది. 'తననేనా?!' మొండి తెగింపుతో రూమ్ బయటికి నడిచాడు. 'ఈ మిస్టరీ ఇవ్వాళ్టితో తేలిపోవాలి' దృఢనిశ్చయానికొచ్చాడు ప్రహ్లాద్.

అతడి రాకకోసం రెండు కళ్ళు ఆశగా నిరీక్షిస్తున్నాయి. "నీ మృత్యువుకి ముహూర్తంరా బేటా" పెదవులు చిన్నగా గొణుక్కున్నాయి.

గేటు దాటి రోడ్డు మీద కొచ్చాడు ప్రహ్లాద్. ఆ డాబాకి, ఈ గేటుకి మధ్య మహా అయితే ఇరవై అడుగులు. చావుకి. బ్రతుకుకి మధ్య దూరం కేవలం ఇరవై అడుగులు. అయిదు నిమిషాలకాలంలో ఆ దూరం తరిగిపోతుంది. అప్పుడు ఉండేది ఒక్కటే-చావు.

గాలి ఆ దారుణ దృశ్యం చూడలేనని ఆ ప్రాంతం నుంచి దూరంగా పారిపోయింది. విపరీతమైన ఉక్కపోత.... చెమట చీకటి.... చావు .... అడుగుల శబ్దం.... ఒకటి.... రెండు.... మూడు.... ఇంక పదిహేడు అడుగులు.

"ప్రహ్లాద్!" ఆ పిలుపుతోబాటు, ఆటో టైర్లు కూడా కీచుమంటూ శబ్దం చేస్తూ, సరిగ్గా ప్రహ్లాద్ ముందాగింది.

'డామిట్!' కళ్ళు తాలూకు పెదవులు చిన్నగా గొణుక్కుని. కనుమరుగయ్యాయి.

ఆటో లోపల నమశ్శివాయ.... "ఎలా వచ్చావురా?" ఆశ్చర్యపోతూ అడిగాడు ప్రహ్లాద్. "నువ్వేదో ఎడ్వంచర్ చేస్తావని భయపడి వచ్చేశాను ఇక అక్కడ వుండలేక" ఆటో వాడికి డబ్బిచ్చి. పంపించేశారు మిత్రులిద్దరూ

డాబాకేసి చూశాడు ప్రహ్లాద్. ఆ డాబా అంతా నిర్మానుష్యం.

"చూసి వస్తానా" నమశ్శివాయతో అన్నాడు ప్రహ్లాద్.

"ఏం చూస్తావు? రేప్పొద్దున డైరెక్టుగా అతనితోనే తేల్చుకుందాము" చెప్పాడు నమశ్శివాయ.

ప్రహ్లాద్ సాయంతో లోపలికి నడిచాడు నమశ్శివాయ.

* * * *

నిద్రలో కాపు శబ్దం వినబడి మెలకువ

వచ్చి కిటికీలో నుంచి బయటికి చూసాడు నమశ్శివాయ.

ఎదురింటి డాబాముందు కారాగింది. చీకట్లో కారు ఆకారం అస్పష్టంగా కనిపిస్తూంది. ఆ డాబా మీది నుంచి "ఎవరో" దిగారు. కారు డోర్ తెరిచి పట్టుకొంటే. లోపలికి ఎక్కిందా ఆకారం. వెంటనే కారు స్టార్టయింది.

కారు డోర్‌లో యిరుక్కుపోయిన చీర కొంగు నమశ్శివాయని వెక్కిరించింది.

కనుమరుగవుతున్న కారుకేసి చూస్తూ భృకుటి ముడివేశాడు నమశ్శివాయ.

## 5

"ఏవండీ". ఆ పిలుపుతో బాటు. తలుపు దబదబా బాదిన చప్పుడు.

"ఎవరది?" పక్కమీది నుంచి లేవకుండానే. అటూ యిటూ దొర్లుతూ అడిగాడు మహదేవ్.

"నేనే సార్. తలుపు తెరవండి."

తలుపు తెరవక తప్పిందికాదు మహదేవ్‌కి. ఎదురుగా ప్రహ్లాద్ కనుబొమలు ముడివేశాడు మహదేవ్. "హూ ఆర్ యూ?"

"మైనేమీజ్ ప్రహ్లాద్ సార్. హనమంతరావ్ గారింట్లో వున్నాము. బికామ్ చదువుతున్నాము."

"అదంతా నాకనవసరం మిస్టర్ ప్రహ్లాద్ మీరొచ్చిన కారణ మేమిటో చెప్పండి."

"రోజూ మీ డాబామీద రాత్రిపూట ఒక అమ్మాయిని చూస్తున్నాము. రాత్రికూడా.. ఆవిడెవరో తెలుసుకుందామని" మహదేవ్ ముఖంకేసి పరీక్షగా చూస్తూ అన్నాడు ప్రహ్లాద్.

క్షణంసేపు తత్తరపడ్డాడు మహదేవ్. ముఖంలో మారుతున్న రంగులని నిభాయించుకొని. చిన్నగా నవ్వాడు. "ఓహ్ అదా! ఓ. కె. లొకాలిటీకి కొత్త అనుకుంటా.

# ప్రేమజ్యోతి

నా మదిలో మెదిలే నీ రూపానికి.
ప్రేమానుబంధాలనే గుడికట్టి.
నిన్నే దేవతగా ఆరాధిస్తున్నా!



నాలోని అభిమానురాగాల్ని
మమతానుబంధాల ప్రమిదలో
వెలిగిస్తున్నా జ్వాల!
అదే నా ప్రేమజ్వాల!!
ఆ జ్వాలే నా దివ్యజ్యోతి
కావాలి మనకదే మధురస్మృతి!!

—'స్వప్న'

ఇక్కడి వాళ్ళందరూ డాబా మీద ఏదో కనబడుతుంటంటారు గాని. నాకేమీ యింతవరకూ కనబడలేదు. అఫ్‌కోర్స్. అప్పుడప్పుడూ ఏవో గాజుల. గజ్జెల శబ్దాలు విని పిస్తుంటాయి"

"అబ్సర్డ్!" బలంగా నొక్కివలికాడు ప్రహ్లాద్. "అదంతా వట్టి కహానీసార్. అసలు మిస్టరీ ఏమిటో మేము తెలుసుకుంటాము లెండి." అంటూ వెనుదిరిగాడు ప్రహ్లాద్.

కళ్ళు కోపంతో ఎర్రబడి వురిమిచూశాయి.

ప్రశాంతవాతావరణాన్ని దగ్ధంచేసిన అతను... మృత్యువు ముద్దాడాలని ఆశపడుతూంది ప్రహ్లాద్‌ని.

"ప్రహ్లాద్! రండి వచ్చి కాఫీ తీసుకొని వెళ్ళుదురు" సాదరంగా లోపలికి ఆహ్వానించాడు మహదేవ్!

గుమ్మంలోకి అడుగు పెట్టగానే ప్రహ్లాద్ కళ్ళు గదిని పరీక్షించాయి. అతడి దృష్టి ఒకచోట ఆగిపోయింది— హేంగర్‌కి వేళ్లాడుతున్న 'బ్రా'....

ఏదో అర్థమైనట్లు ఆనందంతో పులకలేసింది ప్రహ్లాద్ హృదయం. ఆనందాన్ని అణచుకోవటానికి చేసిన ప్రయత్నంలో అతని మోము ఎర్రబారింది.

"మాగన్ను నిద్రలో కారు చప్పుడు.... ఎవరో డాబా మెట్లమీది నుంచి దిగారు. కారులో వెళ్ళిపోయారు బహుశా లేడీ ..." నమశ్శివాయ మాటలు గుర్తుకొచ్చాయి ప్రహ్లాద్‌కి.

"ఒన్ ప్లస్ ఒన్ ఈజ్ టూ—" తేలిక పడ్డ మనసుతో చిరునవ్వు నవ్వాడు ప్రహ్లాద్. మహదేవ్ కంగారుపడ్డాడు. ప్రహ్లాద్ వాలకాన్ని గమనించి.

మృత్యువుకి జీవితానికి చాలా దగ్గరి సంబంధం.... మరింత దగ్గరవుతూంది. ఒకటి ....రెండు ....సెకన్లు...

"హలో గుడ్ మాణింగ్" ప్రహ్లాద్. మహదేవ్ ఆ పిలుపుకి గుమ్మంవైపు తలలు తిప్పి చూశారు.హనుమంతరావ్ గుమ్మంలో నవ్వుతూ నిలబడి వున్నాడు

ఎప్పుడూ రానతను ఈసారొచ్చేసరికి ఆశ్చర్యమేసింది మహదేవ్‌కి. "రండి". మొహమాటానికి ఆహ్వానించాడు.

"ఏంటీ— ఫైన్ మాణింగ్‌నే పెళ్ళిసంబంధాన్ని గురించి మాట్లాడుతున్నారా!" వేయి మెగటన్నుల బాంబు ఒక్కసారిగా ఆ గదిలో పేల్చాడు హనుమంతరావ్.


"పెళ్ళి సంబంధమేమిటి?" ఆశ్చర్యపోతూ అడిగాడు మహదేవ్.

'దుర్మార్గుడా! కొంప ముంచావు కదరా' హనుమంతరావుని మనసులో కసిదీరా తిట్టుకున్నాడు ప్రహ్లాద్.

విషయం వివరించాడు హనుమంతరావ్. "నాకు పెళ్ళా....?" మహదేవ్ ముఖం తెల్లగా పాలిపోయింది. క్షణంలో తేరుకొని ప్రహ్లాద్ కేసి సీరియస్‌గా చూశాడు.

"అబ్బే .... అది .... ఇహిహి" ఏం చెయ్యాలో తోచక. వెర్రి నవ్వు నవ్వాడు ప్రహ్లాద్.

సీరియస్ మూడ్సు నుంచి బయటపడ్డాడు మహదేవ్. "హనమంతరావ్‌గారు! ఈ డాబాని ఖాళీ చేయదల్చుకొన్నాను. ఎవరైనా వుంటే చూడండి."






"అలాగే. తప్పకుండా" తలాడించాడు హనుమంతరావ్.

ఆ మాట విని. ఏదో ఆలోచించసాగాడు ప్రహ్లాద్. కొద్దిసేపటికి అతనా డాబా నుంచి బయటపడ్డాడు.

* * *

విజిల్ వేస్తూ. లోపలికొచ్చిన ప్రహ్లాద్‌ని చూసి ఆశ్చర్యపోయాడు నమశ్శివాయ. "వాట్ హేపెన్డ్?" అడిగాడు.

"ఒన్‌ప్లస్ ఒన్ ఈజ్ టూ. దట్సాల్."

"అంటే?" అర్థంకాలేదు నమశ్శివాయకి.

"అర్థంకాకపోవడానికేముంది? ఎదురింటాయన వయసులో వున్నవాడుకదా! ఎవర్నో తెచ్చుకుంటున్నాడు. ఆమె దయ్యమని. అతడి చెల్లెలని. అందవికారని ఎన్నెన్నో వూహించాము. ఆఖరుకి నీకాలుకి డామేజీ కూడా జరిగింది. తీరా చూస్తే. సింపుల్‌గా కథ తేలిపోయింది" నవ్వుతూ చెప్పాడు ప్రహ్లాద్.

"కథ కాలేదు బ్రదర్. మనకి అర్థంకాని మిస్టరీ ఏదో డాబాలోవుంది. ప్రొద్దున నేను చూసింది భారీ వర్సనాల్టీని. మగాడేమోనని నా అనుమానం. కాని చీరకొంగు....?" ఆలోచనలో పడ్డాడు నమశ్శివాయ.

"ఊరుకో శివా. నీవన్నీ వట్టి అనుమానాలే" తేలిగ్గా కొట్టిపడేశాడు ప్రహ్లాద్.

ఎదురింటి డాబాకేసి పరీక్షగా చూడసాగాడు నమశ్శివాయ.

అతడి మనస్సులో ఓ ఆలోచన రూపుదిద్దుకొంటూంది.

## 6

"ప్లీజ్! కిల్ హిమ్ క్విక్. ఈ నరకయాతనని భరించలేను. అనుక్షణం అతను వేన్నాడుతుంటే సహించలేను."

నవ్వు.... "కథకి క్లైయిమాక్స్ ఇచ్చేవాడినేకాని....ప్చ్....ఇంకొద్దిగంటల్లో...."

* * *

"ప్రహ్లాద్. ఇందాక నువ్వెళ్ళినప్పుడు ఏం జరిగిందో ఒకసారి చెప్పు". క్రచెస్ సహాయంతో కుర్చీలో నుంచి పైకిలేస్తూ. అన్నాడు నమశ్శివాయ.

పూసగుచ్చినట్లు జరిగిన సంగతంతా చెప్పాడు. అతని గదిలో 'బ్రా' చూడటం. మహదేవ్ తత్తరపడటం. అతను 'డాబా' ఖాళీ చేస్తాననటం. ఉత్సాహంగా చిటికేశాడు నమశ్శివాయ. "మహదేవ్‌లోనే మిస్టరీ వుంది. డాబా అంతా అతనిదేకదూ!"

యమా సీరియస్‌గా ఆలోచించి. అన్నాడు ప్రహ్లాద్- "బహుశా అమ్మాయిలని కిడ్నాప్‌చేసి. అతని డాబాలో దాస్తున్నాడేమో! ఎవరూ తన రహస్యం తెలుసుకోకుండా వుండటానికి దయ్యం నాటకం ఆడుతున్నాడేమో!"

"ఛ! బొత్తిగా తెలుగుఫార్ములా సినిమాలా వుంది. మనవన్నీ పనికిరాని ఆలోచనలు" అన్నాడు నమశ్శివాయ. కాసేపున్నాక "ప్రహ్లాద్. ఒకసారి ఎదురింటి డాబా మీదికెళదాము. పరీక్షిద్దాము. ఆ 'మహదేవ్' అనే అతను మేడమీద వున్నాడా?" అడిగాడు ప్రహ్లాద్‌ని.

"మహదేవ్ వెళ్ళిపోయి చాలాసేపయ్యింది" చెప్పాడు ప్రహ్లాద్.

"ఓ కే! మనం చెయ్యబోతున్నది చాలా పెద్ద సాహసం. తాళాలను తేలిగ్గా ఓపెన్ చేసే పరికరమేదన్నా కావాలి. సంపాదించగలవా?" నమశ్శివాయ అడిగాడు.

"ఐ విల్ ట్రై" అరగంటతర్వాత బయట నుంచి వచ్చాడు ప్రహ్లాద్. ఇప్పుడు అతని చేతుల్లో ఎటువంటి తాళాన్నైనా అయినా వూడదీయగల పరికరముంది.

* * *

మధ్యాహ్నం పదకొండున్నర దాటేసరికి. ఆ లొకాలిటీ పూర్తిగా సద్దుమణిగిపోతుంది. మగవాళ్ళందరూ బయటకెళ్ళిపోతారు. ఆడవాళ్ళు వంటిళ్ళకి అంకితమైపోతారు. అక్కడక్కడా కుక్కలు మొరుగుతున్నాయి.

ఎవరూ తమని చూడటం లేదని నిర్ధారించుకొన్న తర్వాత. ఎదురింటివైపు నడిచారు ప్రహ్లాద్. నమశ్శివాయ.

"కళ్ళు" మిలమిలా మెరిశాయి. కుందేళ్ళు వాటంతట అవే వుచ్చులోకి.... అరగంట మాటుకి ప్రతిఫలం.... జేబులోని నేపాల్ ఖుర్కీ బయటికి వచ్చింది. సూర్యకిరణాలు పడి. "తళతళ"మని మెరిసింది. కదలబోయి. చటుక్కున ఆగిపోయాయి కళ్ళు. క్షణమాలోచించి. అక్కడికి అరఫర్లాంగు దూరంలో వున్న టెలిఫోన్ బూత్ వైపు నడిచాయి ఆ కళ్ళతాలూకు కాళ్ళు.

'అనవసరంగా తేనెతుట్టెని కదిలిస్తున్నాయి. తమగోతిని తామే తవ్వుకుంటున్నాయి. బాగుంది!'

* * *


పావుగంట తంటాలుపడ్డ తర్వాత తాళం వూడి. ప్రహ్లాద్ చేతుల్లో కొచ్చింది విజయగర్వంతో నమశ్శివాయకేసి చూసి. చిరునవ్వు నవ్వాడు ప్రహ్లాద్.

తాము చెయ్యబోతున్న పని ఏమాత్రం బెడిసికొట్టినా ఏడు వూచల అవతల వుండాలన్న సంగతి వారికి తెలుసు. తెలిసే ఆ సాహసాని కొడిగట్టారు.

గదినంతా చెరోవైపు వెదకనారంభిం

### శిక్ష

దేహం
తామరాకయింది!
ఒక్క కన్ను మాత్రం—
నీళ్ళ నిధుల్ని దాచుకుంటూనే
ఉన్నాయి!



—ఈ జీవన గంగలో
మునిగినందుకు !!!

—రళా శాస్త్రి

దారు యిద్దరూ. మహాదేవ్ వున్నత ఆర్థిక స్థితిని చెబుతుందాగది. గది మూలగా వున్న బీరువాకేసి నడిచాడు నమశ్శివాయ క్రచెస్ సహాయంతో.

బీరువాకి తాళ మేసి లేదు. లాగేసరికి తలుపు తెరుచుకొంది నమశ్శివాయ కళ్ళు ఒక్కసారిగా బైర్లు క్రమ్మాయి. ఆ బీరువా నిండా రకరకాలైన చీరలు. జాకెట్లు.... బ్రాలు.... అలంకరణ సామగ్రి.... "ఎట్ లాస్ట్ వుయ్ హేవ్ గాట్ యిట్. మేడమీది మెరుపు రహస్యం తెలిసిపోయింది." ఆనందంతో అరిచాడు నమశ్శివాయ.

"ఏమిటీ?" అంటూ దగ్గరకొచ్చాడు ప్రహ్లాద్. నమశ్శివాయ వ్రేలితో చూపిన దెసకేసి చూసేసరికి, బీరువా ఆడుగు అర నుంచి బయటకి తొంగిచూస్తున్న....

"ఎలా సాధ్యం?" చిన్నగా గొణిగాడు ప్రహ్లాద్. "కారణాలు తెలియాలంటే....?" అంటూ బీరువా అంతా చెల్లాచెదురు చేశాడు నమశ్శివాయ. ఇంకో పావు గంట కాలప్రవాహంలో గడిచిపోయాక అతవి అన్వేషణ ఫలించింది. అతనికి కావలసిన వస్తువులు దొరికాయి చేతులు సాచి అందుకునే సమయానికి........

"బొంయ్" మంటూ పోలీస్ సైరన్ వినిపించింది.

"డామిట్! కథ రసపట్టులో వుండగా.... కమాన్, శివా! త్వరగా బయట పడక తప్పదు. లేకపోతే శ్రీకృష్ణ జన్మస్థానమే" అంటూనే. మెరుపుకంటె వేగంతో ముందుకి కదిలాడు ప్రహ్లాద్.

వేగంగా అడుగులేస్తూ, డాబా వెనకనుంచి క్రిందికి దిగిన తర్వాత గుర్తుకొచ్చింది ప్రహ్లాద్‌కి—తనని నమశ్శివాయ అనుసరించ లేదని.

నమశ్శివాయ డాబాపైన నిలబడి జాలిగా

## ఊహాలు-రాత్రులు

నిరంతర శ్రమతో
నిత్యం బ్రతుకు గూర్చి
ఆలోచిస్తూ, కాలాన్ని సాగిస్తున్నా



కాని, రాత్రవగానే
నీ జ్ఞాపకాల్ని, నీ రూపాన్ని
తలుచుకుంటూ ఓ క్షణం!
అప్పుడు వూహల వూయలలో
ఆనందంగా వూగుతా క్షణం!

—సుశీల

తనకేసే చూస్తున్నాడు. ప్రహ్లాద్‌కి ఏం చెయ్యాలో పాలుపోలేదు. అతడొక నిర్ణయానికి వచ్చేలోపలే పోలీస్ వేన్ డాబా ముందు వచ్చి ఆగింది.

"పారిపో ప్రహ్లాద్" పై నుంచి నమశ్శివాయ అరిచాడు. తుపాకీ నుంచి వెలువడ్డ బుల్లెట్‌లా పరుగుదీశాడు ప్రహ్లాద్. అతడెంతో దూరం పోకముందే. కొంతమంది దృఢకాయులు ఎటాక్ చేసారు.

ఒక బలమైన బాణాకర్ర అతని తలను తాకింది. రక్తపుధారలు కారుతుండగా, "అమ్మా" అని గావుకేక పెడుతూ స్పృహ తప్పి పడిపోయాడు ప్రహ్లాద్.

స్పృహలో లేని అతడ్ని మోసుకుంటూ పోయింది ఒక నీలిరంగు మెటాడోర్.

* * *

"అదిగోండి సార్ వీళ్ళ ముఠావాళ్ళు పారిపోతున్నారు" మెటాడోర్ కేసి వేలితో చూపిస్తూ అన్నాడు కానిస్టేబుల్ ఫోర్ ట్వంటీ టు.

"ఊఁ ఫాలో దెమ్" తన సబార్డినేట్స్‌కి ఆర్డర్స్ పాస్ చేశాడు ఎస్సై. పోలీస్ జీప్ మెటాడోర్ వెనకే దూసుకుపోయింది.

జరుగుతున్న తతంగాన్నంతా మౌనంగా గమనిస్తున్నాడు నమశ్శివాయ. అతడి ముందుకొచ్చి ఆగాడు ఎస్సై. "కమాన్ టెల్ మీ! హూ ఆర్ యూ? ఈ మధ్య సిటీలో టెర్రర్ సృష్టిస్తున్న బందిపోట్లు మీరేనా? కాలు ఫ్రాక్చర్ అయినా. దొంగతనాల్లో పాల్గొంటున్నావంటే. నీ గుండె ధైర్యాన్ని అభినందించక తప్పదు. పట్టపగలె ఇంత దారుణానికొడిగట్టారంటే. మీరెవరో గుండెలు తీసిన బంట్లయి వుండాలి...." సీరియస్‌గా డైలాగ్స్ చెబుతున్న ఎస్సైకి అడ్డు పడ్డాడు నమశ్శివాయ. "ఎక్స్‌క్యూజ్ మీ సార్! మేము దొంగలము కాము. రోజూ రాత్రివేళ ఒక ఆడపిల్ల...." అంటూ జరిగినదంతా వివరించాడు.

"అన్‌బిలీవబుల్. హైలీ ఇంపాజిబుల్! మీ కథలు నాకనవసరం! ఆడపిల్లల వెంట పడే రోమియోలే కాక. ఇలా యింట్లోకి అక్రమంగా చొరబడతారూ? చట్టపరంగా మీపైన యాక్షన్ తీసుకోక తప్పదు."

ఎస్సై మాటలకి ఏమనలేని నిస్సహాయుడై పోయాడు నమశ్శివాయ.

* * *

కళ్ళముందు పరుచుకున్న పరదాలు తొలగిపోయాయి. కనురెప్పలు అతిభారంగా పైకెత్తుతూ, ఎదురుగావున్న వాళ్ళకేసి చూశాడు ప్రహ్లాద్.

నలుగురు దృఢకాయులు కండలు తిరిగిన శరీరాలతో నిలబడి వున్నారు. వారి చేతుల్లో నేపాలీ ఖుర్కీలు. వికటంగా నవ్వాడు వాళ్ళ నాయకుడిలా వున్నవాడు. "ఏరా దొంగా! పొరుగువాళ్ళ విషయంలో అనవసరంగా జోక్యం చేసుకున్నందుకు చావబోతున్నావు."

"అంటే మిమ్మల్ని ..." ప్రహ్లాద్ మాటలకి అడ్డుపడ్డాడు నాయకుడు. "అవున్రా!" అంటూ "ఊఁ ఒకే ఒక్క పోటుతో వీడు అయిపోవాలి. సాట్ పనివేలిస్తారు" కత్తులు ఝళిపిస్తూ ముందుకి అడుగేశారు.

చావుకి దగ్గర కాబోతున్న ఆ క్షణం వింత అనుభూతికి లోనయి నోరు మూసుకున్నాడు ప్రహ్లాద్- 'గుడ్‌బై టు ఎవ్విరి థింగ్!'

"కత్తులు కింద పడెయ్యండ్రా" ఢంకా దెబ్బల్లా మ్రోగిన ఆ మాటలకి కళ్లువిప్పి చూశాడు ప్రహ్లాద్.



పోలీసులు. చేతుల్లో తుపాకులతో ఆ రౌడీ ముఠాని రౌండ్ చేసి వున్నారు.

తెల్లమొహాలేశారు రౌడీలు.

ఓ అరగంట తర్వాత పోలీస్ స్టేషన్లో..

"దీనికంతా కారణమెవరు?" ఎస్సై ప్రశ్నకి వెంటనే సమాధాన మిచ్చాడు శంకూ అనబడే ఆ పెద్ద రౌడీ. "మహదేవ్."

"ఇప్పుడతను ఎక్కడున్నాడు?"

శంకూ చెప్పిన అడ్రస్‌కి బయలుదేరింది పోలీస్ జీప్.

## 7

"దీనికి 'ఎవర్షన్ థెరపీ' సరైన ట్రీట్‌మెంట్" చెప్పాడు డాక్టర్ చలపతి తన ఎదురుగా వున్న మహదేవ్‌కి.

ఆ ట్రీట్‌మెంట్‌కైనా దీని నుండి పూర్తిగా బయట పడగలనా?" దీనంగా అడిగాడు మహదేవ్.

"ష్యూర్! దీనికి కారణం మీవాళ్ళ పెంపకం. మీ చుట్టుప్రక్కల వాతావరణ పరిస్థితి...." చెబుతున్న చలపతి. తన గదిలోకొచ్చిన పోలీసులని చూసి ఆపేసాడు. "వాట్ డూ యూ వాంట్?" అడిగాడు వాళ్ళని.

"మిస్టర్ మహదేవ్!"

మహదేవ్ మోము పాలిపోయింది.

"శంకూ...." వణికే స్వరంతో అడిగాడు.

"ఆఁ. వాడిప్పుడు మా చేతుల్లో బందీ. ఇద్దరు యువకులపై హత్యాప్రయత్నం జరిపినందుకు నిన్ను అరెస్ట్ చేస్తున్నాము" చెప్పాడు యస్సై.

"హత్యాప్రయత్నమేమిటి?" ఆశ్చర్య పోతూ అడిగాడు చలపతి.

వివరంగా చెప్పాడు ఎస్సై. "ఓహ్.... గాడ్!" చిన్నగా నిట్టూర్చాడు చలపతి. "మీరొక్క సంవత్సరం ముందు నా దగ్గరికి ట్రీట్‌మెంట్‌కి వచ్చి వుంటే—!"

"ట్రీట్‌మెంటేమిటి?"

"మహదేవ్. ట్రాన్స్‌వెస్టిజమ్. అనే మానసికరోగంతో బాధపడుతున్నాడు. ఈ రోగంతో బాధపడేవారికి ఆడవాళ్ళలా అలంకరించుకోవడం ఒక లక్షణం. మహదేవ్ రోజూ రాత్రివేళ ఆడపిల్లలా అలంకరించుకొనేవాడు .. దానికి సంబంధించిన దుస్తులు. విగ్ సిద్ధం చేసుకున్నాడు."

"ఈ మిస్టరీ తెలుసుకోవాలన్న ప్రహ్లాద్. నవశివాయలని నేరస్తుడు భరించలేక పోయాడు. వారు తనరోగం గూర్చి తెలుసుకుంటే తనపరువు పోతుందేమోనన్న భయంతో కిరాయికి శంకూని కుదుర్చుకొన్నాడు. బెడిసికొట్టింది. అంతే"— మిగిలిన కధ ముగించాడు ఎస్సై.

పోలీసులతో బాటు వెళ్ళిపోతున్న మహదేవ్‌కేసి చూసి 'పూర్ ఫెలో!' బాధపడుతూ అనుకొన్నాడు సైకియాట్రిస్ట్ చలపతి.

* * *

"అమ్మయ్య. అందం గురించి ఎన్ని తంటాలు పడ్డాము."


"అది సర్లేగాని శివా! ఆరోజు కాలింగ్ బెల్ నొక్కితే. లోపలి నుండి మాటలెలా వచ్చాయి?"

"కాలింగ్‌బెల్ నొక్కితే అలా పలికే విధంగా ఎరేంజ్ చేసుకున్నాడు మహదేవ్. దానిని అతడు పారిస్‌నుంచి ప్రత్యేకంగా తెప్పించాడు."

"ఒరేయ్ శివా! ఓ 'అందం' అటెళ్ళిపోతూంది!"

"అయితే కానిద్దామా లేడీ వేట."

"ఓ. కే!"



వేసవి మల్లెల గుబాళింపుతో
పరిమళించే
మీనా వారి డైరెక్ట్ నవలలు
శ్రీరామనవమికి విడుదల!

ఆంధ్రుల అభిమాన యువరచయిత
కొడాలి సాంబశివరావు
కలం నుండి జాలువారిన మూడు ఆణిముత్యాలు
సీతా కళ్యాణం ......... రూ. 13/-
హరి చందన ............ రూ. 16/-
రాణీ సంధ్యాదేవి ....... రూ. 18/-
Bachi

మార్చిలో విడుదలయిన మీనా వారి తాజా నవలలు మీరు చదివారా?

కొడాలి సాంబశివరావు - కళ్యాణ బంధం ....... రూ. 14/-
డా॥ సి. ఆనందారామం - ఇదే నేను కోరేది ..... రూ. 13/-
కె. రామలక్ష్మి - నువ్వే కావాలి .............. రూ. 17/-
శ్రీమతి శ్రీదేవి - కలల చెలి ................ రూ. 20/-
బద్దేపూడి సుధారాణి - ప్రేమబృందావనం ....... రూ. 18/-
కొండముది శ్రీరామచంద్రమూర్తి - ధర్మదీపం ..... రూ. 11/-
పద్మరంగ - హంతకి ........................ రూ. 22/-
అడ్వాన్సుతో ఆర్డర్లు పంపండి!

మీనా పబ్లికేషన్స్ మున్సిపల్ హైస్కూల్ రోడ్ నంద్యాల-518 501

విమల్ దీప్ విమల్ దీప్ విమల్ దీప్
VIMAL®
A RELIANCE PRODUCT
విమల్
వస్త్రాల
ఆథరైజ్‌డ్
షోరూమ్
విమల్ దీప్
ప్రకాశంరోడ్, గవర్నరుపేటసెంటర్
విజయవాడ 2. PHONE: 75558
VIMAL®
A RELIANCE PRODUCT